## మాంట్ ఫోర్ట్ హై స్కూల్‌లో ఘనంగా డైమండ్ జూబ్లీ ఉత్సవాలు




5

కెరటం
( సామాన్యుడి ఆయుధం )
న్యూస్
శనివారం 01 ఫిబ్రవరి 2025
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# విద్య, ఆరోగ్యంపై ప్రజా ప్రభుత్వం దృష్టి

- మహిళల అభివృద్దే కేంద్రంగా నిధుల కేటాయింపు
- బేగంపేటలోని సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాల వార్షిక దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, ఆరోగ్య రంగాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది.. ఈ రంగాల అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన బేగంపేటలోని సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాల వార్షిక దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్య పై పెట్టుబడి మూలంగా గొప్ప మానవ వనరులు రాష్ట్రంలో అభివృద్ధి చెందుతాయి ఫలితంగా ప్రపంచాన్ని ఏలే శక్తి తెలంగాణ కు దక్కుతుందని ఆయన అన్నారు. విద్యా రంగ అభివృద్ధి కోసం ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. 20 నుంచి 25 ఎకరాల మిగతా 2లో..

## మాదిగల ద్రోహి కాంగ్రెస్...

- ఎస్సీ రిజర్వేషన్ అమలులో కాంగ్రెస్ దొంగాట
- ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర ఫైర్
- ఖమ్మం జిల్లా లోని రెండు అసెంబ్లీ స్థానాలలో మాలలకే కేటాయించిన కాంగ్రెస్
- అసెంబ్లీ స్పీకర్, కీలకమైన డిప్యూటీ సీఎం పదవులు సైతం మాలలకేనా..?
- కాంగ్రెస్‌కు సండ్ర ప్రశ్న..

3



## రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖర్‌ను కలిసిన ఎంపీ రవిచంద్ర



**న్యూ ఢిల్లీ, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కే.ఆర్. సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి తదితరులు పార్లమెంటులో ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమైన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఉభయ సభల సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగం ముగిసిన తర్వాత ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖర్ ను మర్యాద పూర్వకంగా కలిసి కొద్దిసేపు ముచ్చటించారు.




## బీసీ రాజకీయ యుద్ధ భేరీ సభను విజయవంతం చెయ్యండి

- ఎమ్మెల్సీ అభ్యర్థి డా.కొలిపాక పిలుపు
- సైకిల్ యాత్రను ప్రారంభించిన డా. కొలిపాక
- 350 కి.మీ చేరిన సైకిల్ యాత్ర

3

## క్షతగాత్రులకు అండగా కమలన్న



2

# మాదిగల ద్రోహి కాంగ్రెస్...

- ఎస్సీ రిజర్వేషన్ అమలులో కాంగ్రెస్ దొంగాట
- ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర ఫైర్
- ఖమ్మం జిల్లా లోని రెండు అసెంబ్లీ స్థానాలలో మాలలకే కేటాయించిన కాంగ్రెస్
- అసెంబ్లీ స్పీకర్, కీలకమైన డిప్యూటీ సీఎం పదవులు సైతం మాలలకేనా..?
- కాంగ్రెస్‌కు సండ్ర ప్రశ్న..




ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేసి మాదిగ సామాజిక వర్గాలను సామాజిక న్యాయం చేయాలన్న భారత సుప్రీంకోర్టు తీర్పును నిర్లక్ష్యం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్న దని సీనియర్ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ధ్వజమెత్తారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నేతలే పోటీ సభలు చేస్తున్నా పార్టీ పరంగా స్పందించడం లేదని – మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మండిపడ్డారు. శుక్రవారం ఖమ్మం లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ అమలు చేయడం లేదని విమర్శించారు. సుప్రీం కోర్టు తీర్పును అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. కానీ ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం లేదన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నేతలే పోటీ సభలు చేస్తున్నా పార్టీ పరంగా స్పందించడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వైఖరి చూస్తుంటే వర్గీకరణకు వ్యతిరేకమని భావించాల్సి వస్తుందని సండ్ర ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీగా భావించాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు పదవులు ఇవ్వడం లేదనీ, రాష్ట్రంలో కీలకమైన డిప్యూటీ సీఎం పదవితో పాటు అసెంబ్లీ స్పీకర్ ఖమ్మం జిల్లాలోని రెండు ఎమ్మెల్యే స్థానాలను సైతం మాదిగలకు ఒక్కటి కూడా ఇవ్వకుండా ద్రోహం చేశారని మండిపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఎస్సీ వర్గాల వారి ఉన్నతి కోసం దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్ నిధులు, 1025 గురుకులాలు, రెసిడెన్షియల్లు ఏర్పాటు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలు పై శ్రద్ధ వహించడం లేదని విమర్శించారు. కెసిఆర్ దళితులకు అత్యంత ప్రాధాన్యమిస్తూ దళిత బంధు ఏర్పాటు చేసి 10 లక్షల రూపాయలు ఇచ్చారు. కాంగ్రెస్ పాలన రాగానే దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ లను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మించి దేశానికే తలమానికంగా ఏర్పాటు చేస్తే, ఇవాళ ఆ విగ్రహానికి తాళాలు ధరించి ఉంచినది కాంగ్రెస్ ప్రభుత్వం. రాష్ట్ర సచివాలయానికే అంబేద్కర్ పేరును పెట్టి దళితుల పట్ల ఉన్న కెసిఆర్ చిత్తశుద్ధిని ఈ తెలంగాణ ప్రజలు గమనించాలి. ఇందిరమ్మ ఇళ్లలో ఎస్సీ, ఎస్టీ లకు అదనంగా లక్ష ఇస్తామని ప్రకటించి అమలు చేయడం లేదని ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎకరం లోపు భూమి కలిగిన దళితులకు వర్తించేలా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం దళిత వ్యతిరేక చర్యలు మానుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ మాదిగ జాతికి అండగా వుంటుందని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ ను తక్షణమే అమలు చేసి ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో తమాషా పద్ధతిలో అమలు చేయాలని సండ్ర డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ లైబ్రరీ చైర్మన్ ఖమర్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు శీలంశెట్టి వీరభద్రం, నాయకులు ఉద్యమకారులు బిచ్చల తిరుమల రావు, బొమ్మెర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాజకీయ యుద్ధ భేరీ సభను విజయవంతం చెయ్యండి

- ఎమ్మెల్సీ అభ్యర్థి డా.కొలిపాక పిలుపు
- సైకిల్ యాత్రను ప్రారంభించిన డా. కొలిపాక
- 350 కి.మీ చేరిన సైకిల్ యాత్ర







వరంగల్ బ్యూరో, కెరటం న్యూస్

బీసీ రాజకీయ యుద్ధ భేరీ సభను విజయవంతం చెయ్యాలని వరంగల్ ఖమ్మం నల్గొండ ఉమ్మడి జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం బీసీ రాజ్యాధికారం కోసం చేపట్టిన బీసీ ఆజాద్ సైకిల్ యాత్ర ను ఉమ్మడి వరంగల్–ఖమ్మం –నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డా. కొలిపాక వెంకటస్వామి జెండా ఊపి ప్రారంభించిన తదనంతరం మాట్లాడుతూ శుక్రవారం ఫాతిమానగర్ జంక్షన్ నుండి బయలుదేరి త్రినగరం లోని వివిధ ప్రాంతాలకు చేరుకుంటుందని, తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2న జరిగే బీసీ రాజకీయ యుద్ధ భేరి సభకు బీసీలంతా పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఈ రోజుకి 350 కిలోమీటర్లు సాగిన సైకిల్ యాత్ర కార్యక్రమం లో బిసి అజాద్ సైకిల్ యాత్ర కన్వీనర్ బత్తుల సిద్దేశ్వర పటేల్, చాపర్తి కుమార్ గాడ్గేను ఘనం గా సన్మానించి సైకిల్ యాత్రను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వల్లాల జగన్, కర్పూరి ఠాకూర్ ఫౌండేషన్ బాధ్యులు రాచకొండ ప్రవీణ్, డా.శ్రీలత,బూర్గుల శ్రావ్య, బీసీ ఇంటలెక్చుల్ ఫోరమ్ కోఆర్డినేటర్ దేశంకోసం ప్రకాష్ అంబేద్కర్ ఆజాద్ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి ప్రచార కార్యదర్శి కుంటి విజయకుమార్ హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు భత్తుల రామ్ నర్సయ్య పటేల్ బి ఆర్ పి ఎఫ్ అధ్యక్షుడు కొట్ల వాసుదేవ్ ఇంచార్జి తీన్మార్ మల్లన్న టీం మాదాం నరేష్ యాదవ్ కలకొటల బాబుపిట్టల వెంకటేష్ ముదిరాజ్ విష్ణు వర్ధన్ రవి జహంగీర్ ముదిరాజ్ తోడేటి సుధాకర్ ముదిరాజ్ చెరిపెల్లి సునీల్ మాదిగ తీన్మార్ మల్లన్న టీం బరుపట్ల రవిబృందం కొయెడ రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ ఘటనపై సిపిఎం నేత మడిపల్లి దిగ్భ్రాంతి

- మృతురాలి కుటుంబానికి సానుభూతి......
- చనిపోయిన కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషన్ చెల్లించి ఆదుకోవాలి....

బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి

బోనకల్ సమీపంలోని సాగర్ కెనాల్ వద్ద కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనపై సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వరమ్మ కుటుంబానికి పరిహారంచెల్లించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని, మరియు ప్రమాదం జరిగిన వారికి వెంటనే మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రగాఢ సానుభూతిని, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు.

## బోనకల్ క్షతగాత్రులతో ఫోన్‌లో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

బోనకల్ మండలంలో ట్రాక్టరు ప్రమాద ఘటనలో క్షతగాత్రులను, ప్రమాద వివరాలను అధికారులను అడిగి ప్రమాద తీవ్రత తెలుసుకున్న భట్టి విక్రమార్క ఈ సందర్భంగా... మృతి చెందిన మహిళా కూలీ యార్రగడ్డ వరమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఉప ముఖ్యమంత్రి అండగా ఉంటామని తెలిపారు. గాయాలు పాలైన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఖమ్మం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు ఆదేశాలు ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బాధితులకు అండగా నిలవాలని ఆదేశించారు.

## బోనకల్ ఘటనపై మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి

- మృతురాలి కుటుంబానికి సానుభూతి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

బోనకల్ సమీపంలోని సాగర్ కెనాల్ వద్ద కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనపై తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఖమ్మం ప్రభుత్వాస్పత్రి వైద్యులను ఆదేశించారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వరమ్మ ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావం

- **క్యాలండర్ ఆవిష్కరణ**
- **ఈ సంఘం తెలుగు రాష్ట్రాల్లో నూతన వరవడి సృష్టించబోతుందని జూపూడి ప్రభాకర్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**




ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావం విద్యార్థి లోకానికి శుభ సూచకం అని దిగంబర్ కాంబ్లే. ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ లో గల రామకృష్ణ ఫంక్షన్ హాల్ అంబేద్కర్ సభా ప్రాంగణంలో ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ వేడుకలు అంగరంగ వైభవం గా జరిగినాయి. ఈ కార్యక్రమానికి పణితి రమేష్ బాబు అధ్యక్షత వహించగా మాల విద్యార్థి సంఘ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసన మండలి సభ్యులు జాతీయ మాల మహానాడు అధ్యక్షులు జూపూడి ప్రభాకర్ రావు, జాతీయ మాల మహానాడు అధ్యక్షులు గండమల్ల చెన్న య్యు, సమతా సైనిక్ దళ్  భారతదేశ ఉపాధ్య క్షులు దిగంబర్ కాంబ్లే ముఖ్యులుగా హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనమండలి సభ్యుడు జూపూడి ప్రభాకర్ రావు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలకు విద్యార్థి సంఘాలు ఉన్నప్పటికీ జాతిని మేల్కొల్పే భాగంలో మాల విద్యార్థులు హాస్టల్లో, గురుకులాల్లో చదువుకున్న వారు ఎవరైతే ఉన్నారో వారు గొప్ప ఆలోచన తోటి వారి యొక్క ఆలోచనలో నుంచి పుట్టినటువంటి ఈ ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఒక తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తెలుగు రాష్ట్రాలలో వారి యొక్క సేవలు ఉపయోగపడాలని అభిలాసించారు. సమయం నగదు మేధో సంపతి ఈ మూడింటిలో ఏదో ఒకటి తన జాతి కోసం కేటాయించినట్లయితే ఈ సమాజంలో ఆ జాతి మనుగడ ఎంతో బాగుంటుందని అభివర్ణించడం జరిగింది . అదేవిధంగా ప్రతి మనిషి తన జీవితంలో చదువు అనే ఆయుధాన్ని ముందు పెట్టుకున్నట్లైతే విజ్ఞాన ఘనిని ఆస్వాదించినట్లయితే తను అనుకున్న లక్ష్యాలు తను అనుకున్న మైలురాళ్లు దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. సమతా సైనిక్ దళ్ దేశ ఉపాధ్యక్షులు దిగంబర కాంబ్లే మాట్లాడుతూ మాల జాతి ఔన్నత్యాన్ని మాల జాతి పౌరుషాన్ని మాల జాతి చరిత్రను చాలా చక్కగా వివరిస్తూ ఈ యొక్క తన జాతిని తన జాతి యొక్క పూర్వపరాలను విద్యార్థి దశనుంచే తెలుసుకొని జాతిలో గొప్ప వ్యక్తులుగా పేరు పొందాలని తద్వారా సమాజానికి ఉపయోగకరంగా ఉండాలని పేర్కొన్నారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య మాట్లాడుతూ మనువాదులతో పొత్త పెట్టుకున్న మందకృష్ణ మాలల మీద విషం చిమ్మటం మానుకొని, 341 అధికరణ ద్వారా రాజ్యాంగ సవరణ చేసుకొని మీకు చేతనైతే నీ మోడీతో పార్లమెంట్లో చట్ట సవరణ చేపించుకో కానీ మాలల మీద విషయం చిమ్మితే ఖబర్దార్ అంటూ తీవ్రంగా ద్వాజమెత్తారు. చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయి కానీ మళ్లీ నీ జాతిని డప్పు కొట్టే కాడికి తీసుకెళ్లి ఉద్యోగాలు రాలేదని ముసలి కన్నీరు కారుస్తూ జాతిని అడ్డం పెట్టుకొని నీవు ప్రజాక్షేత్రంలో ఎంతో కాలం మనగడం సాధించలేవని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ మాల మహానాడు ఉమ్మడి జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోకన్వీనర్ పల్లా రాజశేఖర్, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గుండేటి రమేష్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల జిల్లా నాయకులు జంగం లక్ష్మణరావు, ప్రసాద్, డా బి ఆర్ అంబేద్కర్ సంగం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య గౌరవ అధ్యక్షులు మద్రి ప్రకాష్, గార్లపాటి రవి, జి కృష్ణ, అధ్యక్షుడు దాసరి వీరబాబు, ఉపాధ్యక్షులు పనికి పాపారావు గండమల్ల ప్రభాకర్ రావు జాయింట్ సెక్రెటరీ పాలకుర్తి భాస్కర్, పనితీ రమేష్ బాబు నందికోల బాలకృష్ణ, బుర్రి నరసింహారావు ముత్తమాల ప్రకాష్ గోరంట్ల వెంకటేశ్వర్లు పూరేటి వెంకటేశ్వర్లు హరీష్ దామాల రామారావు గుజ్జు కృష్ణ వరికుటి మోహన్, కందుల చంద్రయ్య  ఆటాపాట పాగి వెంకన్న, కొరివి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకులపై కేసు కొట్టివేత



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

విధులకు ఆటంకం కలిగించారని 16 మంది సిపిఐ నాయకులపై పెట్టిన కేసును ఖమ్మం అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఏపూరి బిందుప్రియ శుక్రవారం కొట్టివేశారు. 2014 సంవత్సరంలో మమత సమీపంలోని సాగర్ కాలువ కట్టలపై పేదలు ఏర్పాటు చేసుకున్న గుడిసెలను పోలీసులు అక్రమంగా తొలగిస్తున్న సమయంలో సిపిఐ నాయకులు అడ్డుకున్నారని తమ విధులకు ఆటంకం కలిగించారని అప్పటి పోలీసులు కేసు నమోదు చేశారు. పూర్తి విచారణ తర్వాత కేసును కొట్టివేశారు. ఈ కేసులో ఉన్న సిపిఐ సీనియర్ నాయకులు మేకల సంగయ్య, ఎన్. రమాదేవిలు మరణించగా మిగిలిన వారిని నిర్దోషులుగా తేల్చారు. ఈ కేసులో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, నగర కార్యదర్శి ఎస్కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, జక్కుల లక్ష్మయ్య, ఉపేందర్, ఎల్లయ్య, స్వర్ణ ప్రశాంత్, జి. రవి, –ఎ. శివ, సామ్రాజ్యం, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు. ఓరుగంటి శేషగిరిరావు ముద్దాయిల తరుపున వాదించారు.

## కండక్టర్ జాన్ భీ, డ్రైవర్ హనుమంతరావుల ఉద్యోగ విరమణ

- **సన్మాన పత్రం, జ్ఞాపిక తో సన్మానించిన డిపో మేనేజర్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**



ఉద్యోగ విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగులు కండక్టర్ జాన్ భీ, డ్రైవర్ హనుమంతరావు లు తమ శేషజీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని, కుటుంబ సభ్యులు వారికి అన్ని విధాల సహకరించాలని ఖమ్మం డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్ ఆకాంక్షించారు. శు క్రవారం సాయంత్రం ఖమ్మం డిపో మీటింగ్ హాల్లో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య అధ్యక్షతన ఏర్పాటైన ఉద్యోగుల సన్మానోత్సవ సభలో కండక్టర్ షేక్ జాన్భీ, అబ్దుల్ ఘని దంపతులను మరియు డ్రైవర్ కొల్లు హనుమంతరావు, ఝాన్సీ దంపతులను మేనేజ్మెంట్ తరపున డిపో మేనేజర్ దినేష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య, అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) వీరన్న,అసిస్టెంట్ ఇంజనీర్ (మెకాని కల్) ప్రవీణ్ కుమార్లఆధ్వర్యంలో పూలదండలు, శాలువలు సన్మాన పత్రం, బహుమతులతో ఘనంగా సన్మాని ంచారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిపో మేనేజర్ ప్రసంగిస్తూ సుదీర్ఘకాలం ఆర్టీసీలో తమ ఉద్యోగ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహి ంచి ఆరోగ్యంగా ఉద్యోగ విరమణ పొందుతున్న కండక్టర్ జాన్ భీ, డ్రైవర్ హనుమంతరావు లను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆప్యాయంగా ఘనంగా సన్మానించడం మరింతగా ఆనందాన్ని కలిగించిందని, వారు తమ ఉద్యోగ జీవితం లోనూ అదేవిధంగా కుటుంబ జీవితం లోనూ సక్సెస్ అయ్యారని కొనియాడారు. వారి స్ఫూర్తితో డిపో ఉద్యోగులు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి తమ ఉద్యోగ జీవితాల్లో, కుటుంబ జీవితాల్లో విజయం సాధించాలని ఉద్బోదించారు. ఆర్టీసీ ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఖమ్మం అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) వీరన్న, సిటీ బస్ స్టేషన్ మేనేజర్ సతీష్ కుమార్, కంట్రోలర్లు పొగాకు వెంకటకృష్ణ, పెద్దిరెడ్డి వెంకటరెడ్డి, గుండు మాధవరావు, కోపెల్లి మల్లయ్య, మిర్యాల వెంకటేశ్వ ర్లు, దండాకిష్టమూర్తి,అప్పన పురుషోత్తమరావు, విద్యా సాగర్, డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ అంజయ్య కార్మిక సంఘాల నాయకులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు, పిట్టల సుధాకర్, పగిళ్లపల్లి నరసింహారావు, తోకల బాబు, బేతంపూడి బుచ్చిబాబు, దామాల లాజర్, రామలక్ష్మి, సునీత గోవి ందమ్మ, శరత్ బాబు రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకు లు ఆకుతోట శ్రీనివాసరావు, బుగ్గవీటి లింగమూర్తి, సుగుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# మాంట్ ఫోర్ట్ హై స్కూల్‌లో ఘనంగా డైమండ్ జూబ్లీ ఉత్సవాలు









**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరం మాంట్ ఫోర్ట్ హై స్కూల్ లో ఘనంగా జరిగిన డైమండ్ జూబ్లీ ఉత్సవాలు ఈ వజ్రోత్సవాలను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ మాన్ ఫోర్ట్ గారి విగ్రహానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఆ తదనంతరం స స్కూల్ భవనంలో పూర్వ విద్యార్థుల సంఘం ఆఫీసును 1964 లో మొదటి అడ్మిషన్ విద్యార్థి సర్వదేవభట్ల శ్రీరామ్ మూర్తి డీఈఓ ప్రారంభించినారు. విద్యార్థుల స్వాగతం నృత్యాలతో ఎన్ సీసీ క్యాడర్ మార్చ్ తో సభా వేదిక పైకి వెళ్ళినారు. ఈ సభకు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఆర్ జె సి కృష్ణ అధ్యక్షతన జరిగినది. ముఖ్యఅతిథి జిల్లా విద్యాశాఖ అధికారి గారు మాట్లాడుతూ ఈ సంస్థ ప్రభుత్వ పాఠశాల లాంటిదని సహకారాన్ని అందిస్తానని అన్నారు. అదేవిధంగా వందల మంది పూర్వ విద్యార్థులు ఇక్కడికి రావడం, స్కూల్ అభివృద్ధికి పాటుపడటం గొప్ప విషయమని కొనియాడారు. స్కూలు 60 సంవత్సరాల రిపోర్టును ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ అలెగ్జాండర్ వివరించినారు. పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు స్కూలు అభివృద్ధికి సహాయం అందించాలని కోరారు. విద్యార్థుల నృత్యాలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. పూర్వ విద్యార్థి జబర్దస్త్ ఫేమ్ కర్తానందం నవ్వులు తో పూర్వ విద్యార్థులు, పిల్లలకు ఆనందానికి అవధులు లేక కేరింతలతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ సభలో పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్ష కోశాధికారి వంజాకు లక్ష్మీనారాయణ రావ్ , రమేష్ బాబు, పూర్వ విద్యార్థులు డాక్టర్ పెరుమాల శ్యాంసుందర్,, డాక్ట ర్ బోడెపుడి అజయ్ కుమార్, డాక్టర్ హనుమాన్, డాక్టర్ వాసుదేవ్, డాక్టర్ సత్యనారాయణ, ఎన్ఐఎన్ సైంటిస్ట్ డాక్టర్ ఆర్లప్ప, అమెరికా నుండి వచ్చిన గుడిపాటి మాధవ్ చార్టెడ్ అకౌంటెంట్, అడ్వకేట్ మానకొండ శివకుమార్, పెద్ద హైగ్రీవ, టీచర్లు, పోలీస్ శాఖ వారు, ప్రభుత్వ ఉద్యోగులు వందలాదిమంది తమ స్కూలు జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రిటైర్డ్ అయిన గురువులను, బదిలీ పైన వెళ్లిన గురువులను, తమకు బోధించిన చనిపోయిన గురువుల కుటుంబ సభ్యులను సన్మానం చేసుకున్నారు, హై స్కూల్ కోలాహాలంగా మారిపోయింది.

# గిరిజనులకు మెగా వైద్య శిబిరాలు ఎంతగానో దోహద పడతాయి

- **భద్రాచలం ఐటిడిపిఓ బి.రాహుల్**

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

మారుమూల ప్రాంతాలలో నివసించే గర్భిణీ స్త్రీలు ప్రాణాంతకమైన వ్యాధులకు వైద్య పరీక్షలు చేయించుకోలేని గిరిజనులకు మెగా హెల్త్ క్యాంపులు ఎంతో దోహద పడతాయని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలం మారుమూల గౌరారం ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ మరియు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వ.ర్యంలో జాతీయ ఆరోగ్య మిషన్ పదకం ద్వారా ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. శిబిరానికి వచ్చిన గిరిజన మహిళలతో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు మాట్లాడుతూ కొండ కోనల్లో నివసించే ఆదివాసి గిరిజనులకు కార్పొరేట్ స్థాయిలో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వాటికి సంబంధించిన మందులు అందజేసి ప్రమాదకరమైన జబ్బులను నయం చేయడానికి వైద్య శిబిరాలు



ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో వివిధ భయంకరమైన జబ్బులకు సంబంధించిన ప్రత్యేక వైద్య నిపుణులచే వివిధ రకాల స్కానింగ్లు చేయించి రోగ నిర్ధారణ అయితే వాటికి సంబంధించిన మందులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరంలో గర్భిణీ స్త్రీల ప్రత్యేక ప్రత్యేక స్కానింగ్, సాత్విక కంటి కంటి పరీక్ష, చిన్నపిల్లల, చర్మవ్యాధి, చెవి, గొంతు సమస్యలపై ప్రత్యేక వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఇందులో భాగంగా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ (52)మరియు అవసరమైన ల్యాబ్ టెస్ట్ చేయడం జరిగిందని, 570 మంది పేషెంట్లకు వివిధ రకాల వైద్య పరీక్షలు జరిపి సరిపడా మందులు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ భాస్కర్, ప్రోగ్రాం అధికారి బాలాజీ, డాక్టర్లు చైతన్య, పుల్లారెడ్డి, రేణుక రెడ్డి, నాగరాజు, సచిన్, మౌనిక, వెంకన్న, వాణి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



